# ఈనాడు
## తూర్పుగోదావరి

మంగళవారం 28 ఆగస్టు 2018 — 16 పేజీలు


# క్రీడలను ప్రోత్సహించేలా పాఠ్యాంశాలు

## జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ సుబ్బారావు

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** క్రీడలను ప్రోత్సహించేందుకు క్రెడిట్ పాయింట్లు ఇచ్చేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్య ప్రణాళికను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్, ఆచార వి.వి.సుబ్బారావు తెలిపారు. స్థానిక అలూమ్ని ఆడిటోరియంలో సోమవారం అనుబంధ కళాశాలల 11వ ఫిజికల్ డైరక్టర్ల సర్వసభ్య సమావేశాన్ని స్పోర్ట్స్ కౌన్సిల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయం క్రీడల నిర్వహణ సంచాలకుడు జి.అబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెక్టార్ కె.పూర్ణానందం, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ హాజరయ్యారు. తొలుత ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ సెక్రటరీ డా.జీపి.రాజు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్‌ల నివేదికను, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ ఇంటర్ యూనివర్శిటీ నివేదికను సభకు నివేదించారు. అనంతరం రెక్టార్ కె.పూర్ణానందం మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చదువులో భాగస్వామ్యం అవ్వాలన్నారు. క్రీడాకారుల్లోని ప్రతిభను వెలకితీసే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయలదే అన్నారు. ఫిజికల్ డైరక్టర్‌లు యోగా, మెడిటేషన్‌పై శిక్షణ ఇవ్వాలని సూచించారు. 2017- 18 విద్యా సంవత్సరంలో చండీఘర్‌లోని పంజాబ్ యూనివర్శిటీ తరపున పాల్గొని విజేతగా నిలిచి రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించిన ఎం.ఎస్.వి.తేజస్విని, బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిని సత్కరించి ప్రసంశాపత్రం, జ్ఞాపిక, ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరక్టర్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్బారావు




పతకాలు సాధించిన ఎంఎస్‌వీ తేజశ్వినిని సత్కరిస్తున్న చిత్రం